బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 4: వేగురుపల్లిలో మంగళవారం గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని అంగన్‌వాడీ కేంద్రం-1లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, చిన్నారుల తల్లులు హాజరై బాల్య వివాహాలు అరికట్టడం, బడి మానేసిన చిన్నారులు బడిలో చేర్పించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. వాటి అమలుకు అందరి సహకారంతో ముందుకెళ్లాలని తీర్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా సింగపురం సమిత, W/o. బాలరాజు, R/o. చిగురుమామిడి, కరీంనగర్ జిల్లా గారు కన్స్‌ట్రక్షన్ లోను నిమిత్తం కరీంనగర్ జిల్లా, చిగురుమామిడిలో విస్తీర్ణం 389 చ.గ.లలో నిర్మితమైన RCC గృహము నెం. 3-18 గల దానిని INDUSIND BANK LTD, కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ సింగపురం సమిత గారు ఇట్టి ప్రాపర్టీని సింగపురం @ ఏలూరు బాలరాజు, S/o కీ॥శే॥ రాజయ్య, నివాసం చిగురుమామిడి, కరీంనగర్ జిల్లా గారి నుండి రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 5332/2021 ద్వారా పొందినారు. ఇట్టి ప్రాపర్టీకి హద్దులు తూర్పు: R&B రోడ్, పడమర: సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి గారి భూమి, ఉత్తరం: సింగపురం రాజయ్య, గడ్డం గోపాల్ రెడ్డి గార్ల ఇండ్లు మరియు బుర్ర రామయ్య గారి భూమి, దక్షిణం: సింగపురం వెంకటరాములు గారి ఇల్లు నెం. 3-19 మరియు సింగపురం లచ్చమ్మ గారి ఇల్లు & త్రోవ, కావున తనఖా పెడుతున్న ప్రాపర్టీపై ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ఇండసిండ్ బ్యాంక్ లి॥, కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

IN THE COURT OF THE HON'BLE
JUNIOR CIVIL JUDGE,
AT : HUZURABAD
OS No. 74 of 2024

BETWEEN :
M/S. ICICI Bank Limited ...Plaintiff
AND
Pathi Srinivas Reddy @Patti Srinivas Reddy & Others ...Defandant

To,
1) Pathi Srinivas Reddy @Patti Srinivas Reddy S/o Sudhakar Reddy, Age: 49 yrs, H. No. 2-31, Venkatraopally Village Huzurabad Mandal, Karimnagar Dist. 505468
2) Pathi Lalitha W/o Srinivas Reddy, Age : 42 yrs, H.No. 2-31, Venkatraopalli Village Huzurabad Mandal, Karimnagar Dist. 505468

Please take Notice that the above OS No. 74 of 2024 is stand posted to 10.02.2025 at 10.30 AM for your appearance. You are hereby directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. If you fail to appear, then the matter will be heard in your absence.
Huzurabad.
Date: 02-02-2025

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
★ Pathipaka Nehancy D/o. Pathipaka Harish, Mother Name Pathipaka Ramya (Old Name) H.No. 8-4-9 Gandhinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed to **Pathipaka Himasutha** (New Name)
NTK-00000

CHANGE OF NAME
★ I, BOGA KRSHNAHARI S/o. Boga Narsaiah R/o. H.No. 4-66, Kistampet, Raikal, Jagtial, T.S. I have changed my Name as **BOGA KRISHNAHARI** S/o. Narsaiah.
NTK-00000

CHANGE OF NAME
★ Pathipaka Latha W/o. Pathipaka Srinivas (Old Name) H.No. 5-4-50, Pathipaka Street, Sircilla Town, Rajanna Sircilla Dist. My Name was changed to **PATHIPAKA VANI W/O. PATHIPAKA SRINIVAS** (New Name)
NTK-00000

CHANGE OF NAME
★ I **REDDY SHIRISHA** W/o.REDDY VISHNU VARDHAN REDDY, HNO 10-3-493/A/10, FLAT NO 302, ROAD NO 5, MARVEL APARTMENT, VIVEKANANDAPURI, TOWN&DIST KARIMNAGAR, TELANGANA 505001, CHANGED MY NAME AS **PITTALA SHIRISHA** W/o. **REDDY VISHNU VARDHAN REDDY**
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

డిప్యూటీ కమిషనర్‌కు బాధ్యతల కేటాయింపు

కార్పొరేషన్, ఫిబ్రవరి 4 : కరీంనగర్ నగరపాలక సంస్థలో నూతనంగా విధుల్లో చేరిన డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మోయినొద్దీన్‌కు బాధ్యతలు కేటాయిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మెప్మా, సిటిజన్ సర్వీస్ సెంటర్ రికార్డు రూమ్ తదితర బాధ్యతలను అప్పగించారు.

డీర్ పార్క్‌కు నెమలి అప్పగింత

నెమలిని రక్షించిన సుమన్‌కుమార్

కొత్తపల్లి, ఫిబ్రవరి 4 : బావుపేట గ్రామంలో మంగళవారం నెమలి అనారోగ్యానికి గురై కదల్లేని స్థితికి చేరుకున్నది. గ్రామస్తులు ఫోన్ ద్వారా బొమ్మకల్‌లో నివాసం ఉండే శ్రీలక్ష్మి జంతు సంరక్షణ శాల అధ్యక్షుడు ఆసిరి సుమన్‌కుమార్‌కు సమాచారం అందించగా, ఆయన అక్కడికి చేరుకొని చికిత్స అందించారు. అనంతరం డీర్ పార్కులో వదిలిపెట్టాడు.

జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్


జంగ శ్రీనివాస్

తిమ్మాపూర్, ఫిబ్రవరి 4: ఇండియన్ నేషనల్ ట్రేడర్స్ యూనియన్ కాంగ్రెస్ ఫెడరేషన్ లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా అల్గునూర్ గ్రామానికి చెందిన న్యాయవాది జంగ శ్రీనివాస్ యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడు మురహరి బుద్దారం ఆధ్వర్యంలో నియమించారు. తమ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు ఎక్కడ సమస్య వచ్చినా లీగల్‌గా అండగా ఉంటామని శ్రీనివాస్ చెప్పారు. తన నియామకానికి సహకరించిన బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పారమిత విద్యార్థుల ప్రతిభ

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4 : ఇటీవల జరిగిన యునిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ ఒలింపియాడ్‌లో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి పతకాలను కైవసం చేసుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు తెలిపారు. ఇందులో బి. దివ్యాన్స్, వి. అక్షయ్, జె.సుదీక్ష, ఆద్య శ్రీ, కె.రుషిక, పూరవ్ మిట్టల్, వశిష్ట నందన్, ఇ.ప్రద్యుమ్న, ఎ.లౌక్య, జి.విహాన్ రెడ్డి, ఎ.హాస్య పటేల్, ఎ.తపస్య, జోయా మెహ్విన్, వి.స్వేత, ఆర్.ఆర్యన్, వి.వైష్ణవి, అన్య రమీన్, జి.అక్షయ సి.శ్లోక, ఆద్య దరీ, ఎ.హంసిని జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.

ఆలయ చైర్మన్‌గా వెంకటరెడ్డి

సైదాపూర్, ఫిబ్రవరి 4: వెన్నంపల్లి స్వయంభూ మత్స్యగిరీంద్రస్వామి ఆలయ చైర్మన్‌గా సారబుడ్ల వెంకటరెడ్డి ఎంపిక య్యారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయనను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండోరోజుకు చేరిన దీక్ష

జమ్మికుంట, ఫిబ్రవరి4: పట్టా భూమిలో ఓ కబ్జాదారుకు పోలీసులు, రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన కాటిపల్లి లక్ష్మి, తదితరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు న్యాయం చేయాలని, తమ భూమి తమకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు, రెవెన్యూ అధికారుల వల్లే కాటిపల్లి కుటుంబానికి అన్యాయం జరిగిందని, దీక్షకు మద్దతు పలుకుతున్న సామాజిక కార్యకర్త షేక్ సాబీర్‌అలీ, దళిత సంఘం నాయకులు అంబాల రాజు ఆరోపించారు. న్యాయం జరిగేంత వరకు దీక్షలు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇక్కడ లక్ష్మి కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్, ఫిబ్రవరి 4 : వెనుకబడిన తరగతుల ఉద్యోగార్థులకు వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. ఎం.రవి కుమార్ తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనుండగా, అర్హులైన ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగులు ఈనెల 9లోగా www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుటుంబ ఆదాయం ఏడాదికి గ్రామీణప్రాంతాల్లోని వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లోని వారికి రూ.2లక్షలు మించకూడదని, ఇంటర్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. ఈనెల 12 నుంచి 14 వరకు దరఖాస్తు చేసుకున్న వారి సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, పూర్తి వివరాల కోసం 0878-226886 నంబర్‌లో కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని స్పష్టం చేశారు.

క్యాన్సర్ రహిత సమాజం కోసం కలిసి రావాలి

- తాత్కాలిక ఆనందం కోసం జీవితం బలి చేసుకోవద్దు
- వైద్య పరీక్షలంటే భయం వీడాలి
- చల్మెడ ఆనందరావు వైద్యశాల చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

మాట్లాడుతున్న వైద్యశాల చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 4: క్యాన్సర్ రహిత సమాజం కోసం ప్రజలందరూ సహకరించాలని చల్మెడ ఆనందరావు వైద్యశాల చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు కోరారు. మంగళవారం కరీంనగర్ మండలం బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు క్యాన్సర్ వైద్యశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ, గుట్కా, మద్యం, సిగరెట్ వంటి మత్తు పదార్థాల వినియోగంతో కలిగే తాత్కాలిక ఆనందం కోసం నిండు జీవితం బలి చేసుకోవద్దని సూచించారు. రక్తం, మలమూత్ర పరీక్షలు, స్కానింగ్‌ల వల్ల వ్యాధి నిర్ధారణ చేయవచ్చని తెలిపారు. క్యాన్సర్ అంటే భయంతో చాలా మంది భయాందోళనకు గురవుతున్నారని, వైద్యరంగంలో వస్తున్న అధునాతన చికిత్స పద్ధతులతో వ్యాధిని నయం చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రోత్సాహం అందించిందని పేర్కొన్నారు. చల్మెడ ఆనందరావు వైద్యశాల పేదలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో రూ.లక్షల ఖర్చుతో కూడుకున్న క్యాన్సర్ చికిత్సను, కరీంనగర్‌లో కేవలం వేల రూపాయల్లోనే అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వైద్యులు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ అసీమ్ అల్లీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణప్రసాద్, క్యాన్సర్ వైద్యశాల హెచ్‌వోడీ డాక్టర్ ఎజిలాఆరసీ, డాక్టర్ జగదీశ్వర్‌గౌడ్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రజిత, డాక్టర్ రుహిసుల్తానా, డాక్టర్ బాష్య, డాక్టర్ రోహిత్, డాక్టర్ మొహినొద్దీన్, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు వెళ్తూ ఎస్ఐ శ్వేత దుర్మరణం

- మరొకరు కూడా మృతి
- చిల్వాకోడూర్ శివారులో ఎదురెదురుగా కారు, బైక్ ఢీకొని ప్రమాదం
- అతివేగమే కారణమన్న ప్రత్యక్ష సాక్షులు
- సీటుబెల్ట్ పెట్టుకుంటే ఎస్ఐకి ప్రాణాపాయం తప్పేదేమో?

శ్వేత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఇన్‌సెట్‌లో ఎస్ఐ శ్వేత (ఫైల్)

గొల్లపల్లి/ చొప్పదండి, ఫిబ్రవరి 4 : పట్టుదలతో ఎదిగిన ఓ మహిళా ఎస్ఐ, విధులకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. కారు, బైక్ ఎదురెదురుగా ఢీకొని అనుకోని రీతిలో చనిపోయింది. ఈ ప్రమాదంలో ఓ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి కూడా దుర్మరణం చెందాడు. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండకు చెందిన కొక్కుల శ్వేత(30) జగిత్యాల డీసీఆర్‌బీలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నది. ఎప్పటిలాగే మంగళవారం డ్యూటీ కోసం తన ఇంటి నుంచి కారులో సొంతగా డ్రైవింగ్ చేస్తూ.. ధర్మారం, రాజారాంపల్లి మీదుగా జగిత్యాలకు బయలు దేరింది. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలోని ఓ బ్యాంకులో ప్రైవేట్ ఉద్యోగిగా పని చేసే మల్యాల మండలం ముత్యంపేటకు చెందిన మల్యాల నరేశ్(26) సైతం విధులు నిర్వర్తించేందుకు బైక్‌పై బయలుదేరాడు. గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ శివారులోకి రాగానే ఎస్ఐ కారు, ప్రైవేట్ ఉద్యోగి బైక్ ఎదురెదురుగా ఢీకొని, కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. అయితే, కారు అతివేగమే ప్రమాదానికి కారణమని, మోటర్ బైక్‌ను ఢీకొట్టడంతో నరేశ్ ఎగిరి పొదల్లో పడి మృతి చెందాడని ప్రత్యక్షంగా చూసిన వారు చెబుతున్నారు. శ్వేత డ్రైవింగ్ సీటులోనే కూర్చున్నట్టు ఉన్నా.. కారు వేగానికి అవతలి వైపున ఉన్న డోర్‌కు తల బలంగా తాకడం వల్లే మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. అయితే ఆమె సీట్‌బెల్ట్ పెట్టుకుంటే ప్రాణాలతో ఉండేదని చెబుతున్నారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పట్టుదలతో చదివి.. ఎస్ఐ కొలువు సాధించి..

ఆర్నకొండకు చెందిన కొక్కుల సుజాత-లక్ష్మీనారాయణ దంపతులకు కూతురు శ్వేతతో పాటు ఇద్దరు కొడుకులు ఉన్నారు. లక్ష్మీనారాయణ టేలరింగ్, సుజాత అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా సని చేస్తూ కుటుంబాన్ని పోషించుకున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసిన శ్వేత ఇంజినీరింగ్ చేసింది. పోలీస్ కావాలన్న లక్ష్యంతో 2016లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైంది. తర్వాత ఎలాగైనా ఎస్ఐ కావాలని శ్రమించి, 2017లో ఎస్ఐగా ఉద్యోగం సాధించింది. గొల్లపల్లి మండలంలో ప్రొహిబిషన్ ఎస్ఐగా విధులు నిర్వర్తించింది. అనంతరం పెగడపల్లి, కోరుట్ల, వెల్గటూర్, కథలాపూర్‌లో ఎస్ఐగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నది. ఈ మధ్యనే జగిత్యాలకు డీసీఆర్బీకి బదిలీపై వచ్చింది. పట్టుదలతో ఎదిగిన కూతురు ఇలా అనుకోని రీతిలో మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆమె మృతికి పోలీసులు ఉన్నతాధికారులు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ప్రభుత్వం తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. శ్వేత అంత్యక్రియలు ఆర్నకొండలో అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు కొప్పుల ఈశ్వర్ ఆర్నకొండలో శ్వేత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె మరణం తీరని లోటని కొప్పుల ఈశ్వర్ విచారం వ్యక్తం చేశారు.

రెండో రోజు మూడు నామినేషన్లు

కలెక్టరేట్, ఫిబ్రవరి 4: ఉత్తర తెలంగాణ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసనమండలి స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. రెండో రోజు మంగళవారం జగిత్యాల, మంచిర్యాల, సిద్దిపేట జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. పట్టభద్రుల స్థానానికి సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వరపల్లికి చెందిన పిడిశెట్టి రాజు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగలధర్మారం గ్రామానికి చెందిన యువరైతు, పట్టభద్రుడు వేముల కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ స్థానానికి మంచిర్యాల జిల్లాకేంద్రానికి చెందిన స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ప్రభుత్వోద్యోగి తిరుమలరెడ్డి చిన్నారెడ్డి నామినేషన్ వేశారు. రెండు రోజుల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం ఎనిమిది మంది, ఉపాధ్యాయుల స్థానానికి నలుగురు అభ్యర్థులు నామినేషన్లు అందజేశారు. దీంతో, ఇప్పటివరకు మొత్తం 12 మంది అభ్యర్థులు, 16 సెట్లు వేసినట్లు అధికారులు తెలిపారు.

తప్పుల్లేని ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 4: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం తప్పుల్లేనని ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి టి.పవన్‌కుమార్ కోరారు. పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికల కోసం జిల్లాలోని పలు రాజకీయ పార్టీల నాయకులతో తన చాంబర్‌లో మంగళవారం సమావేశమయ్యారు. తప్పులకు తావులేకుండా తుది జాబితాల తయారీకి తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నుంచి సిరాజ్‌హుస్సేన్, బీజేపీ నాయకుడు నాంపల్లి శ్రీనివాస్, బీఎస్పీ నాయకుడు సిరిసిల్ల అంజయ్య, టీడీపీ నాయకుడు కళ్యాడపు ఆగయ్య, సీపీఎం నాయకుడు మిల్కూరి వాసుదేవరెడ్డి, ఎంఐఎం నాయకుడు బర్కత్ అలీతో పాటు జడ్పీ అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై సీపీఎం నాయకుల నిరసన

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 4: కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు అన్యాయం చేశారంటూ సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో నగర కమిటీ నాయకులు తెలంగాణ చౌక్‌లో మంగళవారం చేతిలో చిప్ప, చెవిలో పువ్వులతో విన్నూతంగా నిరసన తెలిపారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కుమార్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కొత్తపల్లి-మనోహరాబాద్, కరీంనగర్-కాజీపేట రైల్వే లైన్లు, ట్రిపుల్ ఐటీ. ఐఐటీకి నిధులు మంజూరు చేయించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడికందుల సత్యం, శ్రీనివాస్, నరేశ్, నవీన్, రఘుపతి, రోహిత్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

విద్యానగర్, ఫిబ్రవరి 4 : వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా మంగళవారం నగరంలో ఓమేగా సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో తెలంగాణచౌక్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అమర్ నాథ్, అర్చనారెడ్డి, రణదీప్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

1.25 లక్షల నగదు, ఆభరణాలు రికవరీ

రాంనగర్, ఫిబ్రవరి 4: నగరంలోని అశోక్ నగర్ ప్రాంతంలో గత నెల 25న తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 25న అశోక్ నగర్ చెందిన అంజని ఇంటికి తాళం వేసి వరంగల్ వెళ్లి, తిరిగి వచ్చేసరికి గుర్తు తెలియని దుండగులు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. 1.75 లక్షల నగదు, 35 తులాల బంగారు ఆభరణాలు, 80 తులాల వెండి అపహరించుకుపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలను బట్టి నిందితులను గుర్తించారు. నిందితులు నరేశ్ కుమార్. ఎండీ ఆసిఫ్ పాషా అలియాస్ ఆయాన్‌గా గుర్తించి మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా, నేరం అంగీకరించడంతో చోరీ సొమ్ము 1.25 లక్షల నగదు, బంగారు వెండి ఆభరణాలు రికవరీ చేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని, కేసు ఛేదించిన ఎస్సై భాస్కర్ రెడ్డి, సిబ్బంది బషీర్ ఖాన్ కుమార్‌ను ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ అభినందించారు.

హామీల అమలుకు నిధులు కేటాయించాలి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యార్థుల హామీల అమలుకు నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణి కంఠ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి, శ్రావణ్, వినయ్, అజయ్, అశోక్, రాజేశ్, సాయి కుమార్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో చోరీ

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 4: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని దుర్శేడ్ రేణుకా ఎల్లమ్మ గుడిలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. గడియను విరగొట్టి ఎల్లమ్మ విగ్రహంపై ఉన్న పుసైలను ఎత్తుకెళ్లారని గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో దుర్శేడ్ గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర భూమయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు కొయ్యడ సంపత్‌గౌడ్, డైరెక్టర్ న్యాల కనకయ్యగౌడ్, న్యాలం వీరయ్య గౌడ్, బుర్ర హరీశ్ గౌడ్, కొయ్యడ మారుతీ గౌడ్ తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 4: బొమ్మకల్ బైపాస్‌లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్‌బియ్యాన్ని సివిల్‌సప్లై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. సాయికుమార్ అనే వ్యక్తి గ్రామాల్లో తిరుగుతూ కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని బొమ్మకల్ బైపాల్‌లో ఓ రేకుల షెడ్డులో నిల్వ చేస్తున్నాడు. మంగళవారం సమాచారం అందుకున్న హైదరాబాద్ సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి, షెడ్డులో నిల్వ చేసిన 63 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సాయి కుమార్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. పట్టుకున్న బియ్యాన్ని మండల లెవల్ స్టాక్ పాయింట్ గోదాంకు తరలించారు. కార్యక్రమంలో గంగాధర సివిల్ సప్లై డీటీ ఉషా, ఎఫ్ఐ అన్వర్‌ఖాన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది సేవలపై వైద్యాధికారుల పర్యవేక్షణ

విద్యానగర్, ఫిబ్రవరి 4 : కరీంనగర్‌లోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో పేషెంట్లను వారి బంధువులే వీల్‌చైర్, స్ట్రెచర్‌లపై తీసుకెళ్తున్నారనే ఆరోపణలు రావడంతో వైద్యాధికారులు, నర్సింగ్ సూపరింటెండెంట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ప్రతి పేషెంట్ ఈసీజీ, ఎక్స్‌రే, స్కానింగ్, ల్యాబ్ పరీక్షలకు ఎక్కడికి వెళ్లినా వీల్‌చైర్, స్ట్రెచర్‌తో పేషెంట్‌కేర్ తప్పక ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో దవాఖానలో ఎక్కడ చూసినా వీల్‌చైర్లతో పాటు పేషెంట్ కేర్‌లు కన్పిస్తున్నారు.

రైతులను ఇబ్బందిపెట్టే చర్యలను సహించేది లేదు

జమ్మికుంట, ఫిబ్రవరి 4: రైతులను ఇబ్బందిపెట్టే చర్యలను సహించేది లేదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం వ్యాపారులను హెచ్చరించారు. మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి మల్లేశం, అధికారులు, వ్యాపారులు, అడ్తీదారులు, తదితరులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నాణ్యమైన ఉత్పత్తులను గరిష్ఠ ధరలు చెల్లించి కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధరల్లో కోతలు క్షమించేది లేదని హెచ్చరించారు. అనంతరం సీసీఐ కొనుగోళ్లు చేస్తున్న కేంద్రాలను అధికారులతో కలిసి సందర్శించారు. హుజూరాబాద్ రోడ్డులో గల చెక్‌పోస్టును తనిఖీ చేశారు. చైర్‌పర్సన్ వెంట కార్యదర్శి మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి రాజా, అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

విధులకు ఆటంకం కలిగించిన ఒకరిపై కేసు

రాంనగర్, ఫిబ్రవరి 4: నగరంలోని ప్రముఖ వాణిజ్య ప్రాంతమైన గంజిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతుండడంతో ట్రాఫిక్ పోలీసులు ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించేందుకు మంగళవారం డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో ఆక్రమణలు తొలగిస్తుండగా, ఫుట్‌పాత్‌పై తమలపాకుల వ్యాపారం చేసే అన్వర్ ఖాన్ అనే వ్యక్తి ప్లాస్టిక్ బాటిల్‌లో తెచ్చిన మండే స్వభావం గల ద్రవాన్ని మీద పోసుకోవడమే కాక మున్సిపల్ ఉద్యోగులైన అయిన బండారు లక్ష్మణ్, విజయ్‌తోపాటు మరో ఇద్దరిపై చల్లి దుర్భాషలాడుతూ హంగామా చేశాడు. మున్సిపల్ ఉద్యోగి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించిన అన్వర్ ఖాన్‌పై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కలెక్టరేట్, ఫిబ్రవరి 4: కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్‌ల నిర్వహణ, తదితర ఏర్పాట్లను కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం పరిశీలించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటుపై పోలీసు అధికారులతో చర్చించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం బ్యాలెట్ బాక్స్‌లు ఉపయోగించనున్న నేపథ్యంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేశ్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

బధిరుల పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ అభినందన

జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో కలెక్టర్

కొత్తపల్లి, ఫిబ్రవరి 4 : కరీంనగర్ మల్కాపూర్ రోడ్డులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల మొదటి శనివారం రౌండ్ టేబుల్ ఇండియా స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయస్థాయి బధిరుల ఆటల పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. వివిధ పోటీల్లో 15 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొని ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి 12 బహుమతులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.

జమ్మికుంట సీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం

జమ్మికుంట, ఫిబ్రవరి 4: పాపులేషన్ రీసెర్చ్ సెంటర్(పీఆర్సీ)ప్రతినిధి డాక్టర్ వీ శరవణకుమార్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)ను మంగళవారం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు సెంటర్లన్నీ కలియ తిరిగారు. గదులు, గదుల్లోని బెడ్లు, ఆపరేషన్ థియేటర్లు, సౌకర్యాలు, ఓపీ, రికార్డులు పరిశీలించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, పేద ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యసిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు. అంతకుముందు సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సన్మానం చేశారు. ఇక్కడ డీపీవో స్వామి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, డీహెచ్ఈ ప్రతాప్, వైద్యుడు, సిబ్బంది, తదితరులున్నారు.

ఎస్ఆర్ఆర్ కళాశాలలో జాతీయస్థాయి సెమినార్

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4 : జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'కరోనా అనంతరం మానవ జీవన విధానంలో వచ్చిన మార్పులు, అంటు వ్యాధులు, పర్యావరణం' అంశంపై ఒక రోజు జాతీయస్థాయి ఆన్‌లైన్ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగ సహాయ ఆచార్యుడు డాక్టర్ నాగేశ్వరరావు ఆమంచి హాజరై కీలక ఉపన్యాసం చేశారు. ఎజెండా 2030- సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 17 లక్ష్యాల గురించి అవగాహన కల్పించారు. అలాగే, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ, ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా అసోసియేట్ ప్రొఫెసర్ జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఏ జ్యోతిలక్ష్మి వ్యవహరించగా, వెబినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే కిరణ్మయి, కో కన్వీనర్ డాక్టర్ బానోత్ కల్పన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4 : రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్ పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ 18వ జిల్లా మహాసభలు రెండో రోజు ముకుందలాల్ మిశ్రా భవన్‌లో జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్, కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు అభిలాష్, రోహిత్, పూజ, సహాయ కార్యదర్శులు వినయ్, బోగేశ్, శ్రీజ, వివిధ మండలాల డెలిగేట్స్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల నిర్బంధం

శంకరపట్నం, ఫిబ్రవరి 4: మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను మంగళవారం కేశవపట్నం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలనే డిమాండ్‌తో మాజీ సర్పంచుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ సర్పంచులు హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకున్నారు. పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకుని సాయంత్రం వదిలిపెట్టారు.

లీగల్ ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా గర్శకుర్తి వాసి

గంగాధర, ఫిబ్రవరి 4 : లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ (తెలంగాణ న్యాయ వేదిక) రాష్ట్ర కమిటీ సమావేశాన్ని మంగళవారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించారు. సమావేశంలో ఫోరం రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన దూస గౌరీశం, ప్రధాన కార్యదర్శిగా జి. కరణ్, ఉపాధ్యక్షుడిగా నరేశ్ కుమార్, సహ కార్యదర్శిగా శ్రవణ్, కోశాధికారిగా జనార్దన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కాసీం, మధు ఎన్నికయ్యారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు గౌరీశం మాట్లాడుతూ, రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని, హక్కులను కాపాడడానికి, న్యాయం కోసం పోరాడడానికి లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘం, ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి ఏబీవీపీ వినతి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4 : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శాతవాహన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ జెల్లపెల్లి అంజన్న మాట్లాడుతూ, యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని, యూనివర్సిటీలో వృత్తివిద్య కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. అలాగే, ఉమ్మడి జిల్లా విద్యార్థులకు ఉపయోగపడేలా అన్నిరకాల కోర్సులు యూనివర్సిటీలో బోధించేలా చూడాలని విన్నవించారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ


శేష వాహనంపై ఊరేగుతున్న స్వామివారు, పాల్గొన్న భక్తులు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4 : మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు మంగళవారం అంకురార్పణ చేశారు. ఇందులో భాగంగా, పాత బజార్ శివాలయం నుంచి పుట్ట మట్టిని సేకరించి గోవింద నామస్మరణల మధ్య భారీ ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. సాయంత్రం భక్తుల కోలాట నృత్యాల మధ్య శ్రీవారు శేషవాహనంపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ కనువిందు చేశారు. కార్యక్రమంలో ఈవో కె. సుధాకర్, ఆలయ ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా, ఉత్సవాల కల్చరల్ ఆర్గనైజర్ గోగుల ప్రసాద్ నేతృత్వంలో పావని బృందం, తిరుమల బృందం, సరళ బృందం సాంస్కృతిక ప్రదర్శనలు, వంగళ సురేంద్రాచారి శిష్య బృందం భారతనాట్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. గాజుల ప్రీతి భక్తి సంకీర్తనలు అలరించాయి.